## 'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ


మణుగూరు టౌన్: అభిప్రాయాలు తెలుపుతున్న రైతులు

దమ్మపేట, జూలై 3: రైతు భరోసా పథకంపై దమ్మపేట సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతుల అభిప్రాయాల సేకరణ కార్యక్రమం జరిగింది. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు, ఎలాంటి పరిమితులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని రైతులంతా కోరారు. సొసైటీ అధ్యక్షుడు రాఘవరావు, జడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, ఏడీఏ అఫ్జల్ బేగం, ఏవో చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, జూలై 3: మండలంలోని గుట్టమల్లారం రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ బుధవారం జరిగింది. రైతులు అభిప్రాయాలు తెలిపారు. ఎస్‌సీడీ ఖుర్షీద్, ఏడీ తాతారావు, ఏవో రామశివరావు, ఇన్‌స్పెక్టర్ రమేశ్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు దొండేటి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయ ఆవరణలో పాము


పామును పట్టుకున్న సంతోష్‌ని అభినందిస్తున్న ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూలై 3: ఎస్పీ కార్యాలయ ఆవరణలోకి బుధవారం చొరబడిన పామును ప్రాణధార ట్రస్ట్ నిర్వాహకులు పట్టుకుని నిర్జన ప్రదేశంలో వదిలారు. కార్యాలయ ఆవరణలో పాము ఉందని తెలియడంతో సిబ్బంది ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్‌కి సమాచారం ఇచ్చారు. సంతోష్ వెంటనే అక్కడికి చేరుకుని పామును బంధించి జనాలు లేని ప్రదేశంలో వదిలేశాడు. సంతోష్‌ని ఎస్పీ అభినందించారు. ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా సంతోష్ ఎస్పీకి మొక్కను బహూకరించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పాల్వంచ రూరల్, జూలై 3: అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పాల్వంచరూరల్ పోలీసులు నాగారం వద్ద స్వాధీనం చేసుకున్నారు. బుధవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమతులు లేకుండా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆపి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రగ్స్‌పై పోలీసుల అవగాహన

కొత్తగూడెం క్రైం, జూలై 3: డ్రగ్స్ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివ ప్రసాద్ పాఠశాలలు, బస్తీల్లో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు మాదకద్రవ్యాల వల్ల ఎంతోమంది జీవితాలను ఛిద్రం చేసుకోవడంతోపాటు వారి కుటుంబాలను కూడా రోడ్డున పడేస్తున్నారని అన్నారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి పౌరుడు పాటుపడాలని సూచించారు.

## పింఛన్లు సకాలంలో ఇవ్వాలి

దుమ్ముగూడెం, జూలై 3: రాష్ట్రంలోని ప్రజలకు పింఛన్లను సకాలంలో అందజేయాలని, లేకుంటే పోరాటం తప్పదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో వంశీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పుల్లయ్య, చంద్రయ్య, చిలకమ్మ, శ్రీనుబాబు, సమ్మక్క, ఎండీ బేగ్, వీర్రాజు, వీరభద్రం పాల్గొన్నారు.

## అటవీ గ్రామాల్లో వైద్యశిబిరాలు

చర్ల, జూలై 3: మండల సరిహద్దు బత్తినపల్లి, బట్టిగూడెం అటవీ గ్రామాల్లో సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఇటీవల వర్షాలు పడడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున శిబిరాలు ఏర్పాటు చేశారు. 88మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. డీపీఎంవో చింతా సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేట ఎంఆర్ఐ-2 సస్పెన్షన్

దమ్మపేట, జూలై 3: దమ్మపేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)- 2 ఎర్రయ్యను కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సస్పెండ్ చేశారు. మండలంలోని నాగుపల్లి గ్రామస్తుడు బండి లక్ష్మినారాయణ రెడ్డి, తన కుటుంబ సభ్యులకు నివాస ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేశారు. ఈ పత్రం మంజూరు చేసేందుకు ఎంఆర్ఐ రూ.10వేలు డిమాండ్ చేశారని, ఈ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా తీసుకున్నారని కలెక్టర్‌కు లక్ష్మినారాయణ రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ ఆదేశంతో తహసీల్దార్ నరేష్‌తో ప్రాథమిక విచారణ జరిపారు. లంచం తీసుకున్నట్లుగా ఈ విచారణలో తేలింది. దీంతో ఎర్రయ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

**CHANGE OF NAME**

* I, **ABDUL JABBAR** CHANGED MY NAME AS **SHAIK ABDUL JABBAR,** S/O. GHULAM DASTAGIR, R/O. H.NO. 9-1-109/1, MATHURA BASTHI, KOTHAGUDEM - 507101, BK.DIST.
KMM -

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**అమ్మకం**

★శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు. TS05UB - 3139 - 2015 TATA LPT 3118 FBT, AP37CP-8263 - 2015 MAHINDRA 275 DI, TS28K 8868 - 2021 SWARAJ 963 HARVESTER, TS04EM 0838 - 2016 - 5310 HARVESTER, TS02EX - 2639 - 2018 - 5310 HARVESTER, సంప్ర : 9666382345, 9000014364
గమనిక : ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి


మణుగూరు టౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్, జూలై 3: వానకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఆయన బుధవారం ప్రజాభవన్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వైద్యాధికారులతో సమావేశమయ్యారు. డయాలసిస్ కేంద్రంలో సౌకర్యాల లోపం; ఆస్పత్రుల్లో గదులు, సిబ్బంది కొరత, డిప్యూటేషన్ వివరాలు, వైద్యుల గైర్హాజరు, రోజూ రోగుల రద్దీ తదితరాంశాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 104, 108, మొబైల్ టీంలు, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీలు, పల్లె దవాఖానాలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని చెప్పారు. ఏదేని సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజ్‌కుమార్, వైద్యులు సునీల్, శైలేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 3: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ చీమల నాగరత్నమ్మ కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి బ్లీచింగ్ చల్లించాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎంపీడీవో ధన్‌సింగ్, వైస్ ఎంపీపీ మండల రాము, జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, జూలై 3: టేకులపల్లిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకులం పాఠశాలలో బుధవారం వైద్య శిబిరాన్ని సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ నిర్వహించారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. వ్యక్తిగత, పరిసరా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సాపిడి రవీందర్, ఉపాధ్యాయులు చైతన్య, మాధురి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, స్టాఫ్ నర్స్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**


లక్ష్మీదేవిపల్లి : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి, జూలై 3: మానవాళి మనుగడకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం వన మహోత్సవంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మానవాళి మనుగడ సాఫీగా ఉండాలంటే మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో కిష్టాగౌడ్, ఎఫ్డీవో కోటేశ్వర రావు, ఎఫ్ఆర్‌వో ఉమ, సురేశ్, డీఆర్‌వోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, శ్రీను, దేవీ, నాగమల్లేశ్వరి, సర్దార్ ఆలీ, సీపీఐ నాయకులు సాబీర్‌పాషా, మురళి పాల్గొన్నారు.

### త్వరలో బైపాస్‌రోడ్డు పనులు ప్రారంభం

కొత్తగూడెం అర్బన్, జూలై 3: నిలిచిపోయిన పాల్వంచ- కొత్తగూడెం బైపాస్‌రోడ్డు పనులను ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని ప్యూన్‌బస్తీ, పాత కొత్తగూడెం శివారులోని ప్రతిపాదిత బైపాస్‌రోడ్డు నిర్మాణ ప్రాంతాలు, రోడ్డు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని అన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భూక్యా శ్రీను, కూనంనేని భరత్, జలీల్ పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో వన మహోత్సవం


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట టౌన్, జూలై 3: స్థానిక పాపిడిగూడెం రోడ్డులోగల అటవీ క్షేత్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వన మహోత్సవం జరిగింది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. అటవీ శాఖ డివిజన్ పరిధిలో వెయ్యి ఎకరాలలో ఆరు లక్షల మొక్కలను నాటనున్నట్లు ఎఫ్‌డీవో కె దామోదర్‌రెడ్డి తెలిపారు. అశ్వారావుపేటలోని 82 ఎకరాలలో మొక్కలు నాటుతున్నామన్నారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు వేముల భారతి, ఫారెస్ట్ రేంజర్లు మురళి, కరుణాకరాచారి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎండీవో జి శ్రీనివాసరావు, ఎంపీవో సీతారామరాజు, ఈవో గజవెల్లి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందుబాటులో ఉండాలి

చంద్రుగొండ, జూలై 3: అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పంచాయతీల్లో రోజూ పారిశుధ్య పనులు జరిగేలా కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంపీడీవో అశోక్, మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, ఎంపీపీ పార్వతి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాల్సిందే..

**- సీఎం, డిప్యూటీ సీఎంలకు పొదెం వినతి**


సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం, జూలై 3: రాష్ట్ర విభజన, ముంపు విభజన నేపథ్యంలో ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. ఈ మేరకు సీఎం, డిప్యూటీ సీఎంలకు వినతిపత్రం అందజేశారు. గతంలో భద్రాచలం మండలంలో ఉన్న యటపాక, కన్నాయిగూడెం, పురుషోత్తపట్నం, పిచుకలపాడు, గుండాల గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో చేర్చితే పూర్వవైభవం వస్తుందని వివరించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైదరాబాద్‌లో సమావేశం కానున్న సందర్భంగా ఈ విషయంపై చర్చ జరిపి భద్రాచలానికి మేలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఇవ్వాలి

జూలూరుపాడు, జూలై 3 : గత ప్రభుత్వం రూపొందించిన డిజైన్ ప్రకారం సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను వర్షాధారిత ప్రాంతమైన జూలూరుపాడు మండలంలోని భూములకు అందించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాసా నరేష్, వెంకటేశ్వర్లు, వెంకటి, పద్మ, సుగుణ, మధు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి, జూలై 3: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో గురువారం జరిగే సభ ప్రచార పోస్టర్‌ను న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు.బుధవారం మండలంలోని బద్దుతండాలో ఆవిష్కరించారు. భూక్యా హర్జ్య (మండల కార్యదర్శి), భూక్యా నర్సింగ్, కిర్య, అమర్ సింగ్, జబ్బార్, మీట్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లెందు రూరల్, జూలై 3: మండలంలోని కొమరారంలో ఇటీవల మృతిచెందిన మంచా సత్యనారాయణ(50) కుటుంబాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. పోలారం పంచాయతీలో విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడిన నడిగొడ్డి రాంబాబును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీ సభ్యుడు పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని ఆత్మహత్య

ఆళ్ళపల్లి, జూలై 3: గిరిజన విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు... మండలంలోని అనంతోగు గ్రామానికి చెందిన జార కృష్ణయ్య-శిరోమణి దంపతుల మూడవ కుమార్తె జార ఐశ్వర్య(11). ఇదే గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నది. హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేదంటూ ఇంటి వద్దనే ఉంటున్నది. ఆమెకు మంగళవారం ఉదయం తల్లిదండ్రులు నచ్చజెప్పి హాస్టల్‌కు పంపించారు. అదే రోజు సాయంత్రం ఇంటికి తిరిగొచ్చింది. తల్లిదండ్రులు ఏమంటారోనన్న భయంతో, ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. ఆమె పరిస్థితిని ఇరుగుపొరుగు వారు గమనించి, తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఐశ్వర్యను కొత్తగూడెం ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె అక్కడే మంగళవారం అర్ధరాత్రి మృతి చెందింది. బుధవారం ఉదయం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

## దోమల నివారణకు ప్రత్యేకశ్రద్ధ చూపాలి

కొత్తగూడెం అర్బన్, జూలై 3: జిల్లాలోని ప్రతి గూడెం, తండాలు, గ్రామాల్లో ఎమర్జెన్సీ హెల్త్ క్యాంపులు పెట్టి విష జ్వరాలు నుంచి ప్రజలను కాపాడాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక శేషగిరిభవనంలో తెలంగాణ గిరిజన సమైక్య సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. దోమల నివారణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గుగులోత్ రాంచందర్, నగేష్, మూడ్ గణేష్, బాలాజీ, సురేష్ పాల్గొన్నారు.

## రామయ్య సేవలో యూనియన్ నాయకులు

భద్రాచలం, జూలై 3 : భద్రాద్రి రామయ్యను బుధవారం ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ 1104 యూనియన్ నాయకులు దర్శించుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేమునూరి వెంకటేశ్వర్లు, సాయిబాబా, వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు వాతాడి దుర్గా అశోక్, జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

## 6న 'చలో హైదరాబాద్'

ఆళ్ళపల్లి, జూలై 3: గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలన్న డిమాండుతో ఈ నెల 6న హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం (చలో హైదరాబాద్) నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగా రాంబాబు చెప్పారు. మండలంలోని మర్కోడు ఆశ్రమ బాలుర పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగా ఉద్యోగోన్నతులు, ఆరేళ్లుగా బదిలీలు లేవని అన్నారు. 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలని కోరారు.

## 'సమయపాలన పాటించండి'

జూలూరుపాడు, జూలై 3: అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటించి విద్యార్థులకు సరళమైన భాషలో విద్యాబోధన చేయాలని ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్ట్ సీడీపీవో నిర్మలాజ్యోతి పేర్కొన్నారు. బుధవారం పడమటనర్సాపురం రైతువేదికలో అంగన్‌వాడీ సిబ్బందికి నిర్వహిస్తున్న ఈసీసీఈ శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. నూతన విద్యా విధానంలో భాగంగా 3-6 సంవత్సరాల పిల్లల విద్యను సరళతరం చేసినట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు గంగాజలం, లక్ష్మి, నాగమణి, శకుంతల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసు కొట్టివేత

ఇల్లెందు రూరల్, జూలై 3: చెల్లని చెక్ కేసును ఇల్లెందు మేజిస్ట్రేట్ కీర్తి చంద్రికారెడ్డి బుధవారం కొట్టివేశారు. ఇల్లెందు పట్టణానికి చెందిన ఎం.పద్మ వద్ద ఖమ్మం నగరానికి చెందిన జి.అశాలత రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు చెక్ ఇచ్చారు. దీనిని ఫిబ్రవరి 20, 2015న బ్యాంక్‌లో వేయగా, తగినంత నగదు లేకపోవడంతో చెల్లలేదు. దీంతో పద్మ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో నేరం రుజువు కాలేదు. దీంతో కేసును కొట్టివేస్తూ మేజిస్ట్రేట్ బుధవారం తీర్పునిచ్చారు. ముద్దాయి తరపున సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్, దంతాల ఆనంద్ వాదించారు.

## పాఠశాలలకు బీరువాలు అందజేత

అన్నపురెడ్డిపల్లి, జూలై 3: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కొత్తగూడెం డివిజన్ తరపున బీరువాలను అటవీ అధికారులు బుధవారం అందించారు. అబ్బుగూడెం యూపీఎస్‌కు-1, మర్రిగూడెం యూపీఎస్‌కు-1, అన్నదైవం పాఠశాలకు-2 బీరువాలను అందజేశారు. కార్యక్రమంలో అటవీ అధికారులు వెంకటేశ్వరరావు, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా రామయ్య నిత్య కల్యాణం

భద్రాచలం, జూలై 3: భద్రాద్రి రామాలయంలో సీతారాముల నిత్య కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్య కల్యాణంలో పాల్గొన్న 17జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

## అన్నదాన పథకానికి వితరణ


లక్ష విరాళం అందజేస్తున్న దాత

భద్రాచలం, జూలై 3: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలం నాడుపూరు గ్రామానికి చెందిన రాధాకృష్ణమూర్తి, సుశీల దంపతులు రూ.2 లక్షలు వితరణ అందజేశారు. బుధవారం ఆలయానికి విచ్చేసిన వారు రామయ్యను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఈవో రమాదేవికి రూ.2 లక్షలు అందజేసి రశీదు స్వీకరించారు. ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఓఎస్డీ

భద్రాచలం, జూలై 3 : భద్రాద్రి రామయ్యను కొత్తగూడెం ఓఎస్డీ పరితోశ్ పంకజ్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ఓఎస్డీ ధ్వజస్తంభం వద్ద, అంతరాలయంలోని మూలవరుల వద్ద పూజలు చేశారు. ఆయన వెంట దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, వేద పండితులు ఎస్టీజీ కృష్ణమాచార్యులు, అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి


అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రెహమాన్

లక్ష్మీదేవిపల్లి, జూలై 3 : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నలంద జూనియర్ కాలేజీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలు చాకచక్యంగా వ్యవహరిస్తూ సైబర్ నేరాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, జిల్లా సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జితేందర్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 3: సైబర్ నేరాలు, నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు ఎస్సై సందీప్ హెచ్చరించారు. ఆయన బుధవారం ఇల్లెందు మైనార్టీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇల్లెందు మండలంలోని కొందరు ఇటీవల సైబర్ మోసాలకు గురయ్యారని చెప్పారు. ప్రిన్సిపాల్ ముదాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హాస్టల్ వర్కర్ల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

పాల్వంచ, జూలై 3: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహాల్లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలపై ఇఫ్టూ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, గోనెల రమేశ్ మాట్లాడుతూ కేజీబీవీల్లో వర్కర్స్ 12గంటలపాటు పని చేస్తున్నారని, శ్రమకు తగిన ప్రతిఫలం అందడం లేదని పేర్కొన్నారు. 17 వేల నుంచి 19 వేల వరకు వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, గోపాలరావు, రమేష్, రాజశేఖర్, సావిత్రి, కుమారి, రజిత, అఖిల, అచ్చమ్మ, శ్రీదేవి, పార్వతి, రజిని, నాగమణి పాల్గొన్నారు.

## గ్రామాల్లో దోమలమందు స్ప్రే

పర్ణశాల, జూలై 3: పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పర్ణశాల, పెద్ద ముసలిమడుగు గ్రామాల్లో మొదటి విడత దోమల మందు స్ప్రే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డాక్టర్ రేణుకారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పరిశీలించారు. దోమల మందును ఇంట్లో పిచికారీ చేయించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిమెంట్ గోలాలు, నీటి డ్రమ్ములు వారానికి రెండుసార్లు శుభ్రం చేసుకోవాలని, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. హనుమంతు, రామకృష్ణ, నాగేశ్వరరావు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతకు అభినందన

ఇల్లెందు రూరల్, జూలై 3: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి హైస్కూల్‌లో జరిగిన కవితలు, పోస్టర్ మేకింగ్ పోటీల్లో ఇల్లెందులోని జడ్పీఎస్ఎస్ సుభాష్‌నగర్ విద్యార్థిని టి.భావన జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. 'భూమి పునరుద్ధరణ' అంశంపై ఆమె పోస్టర్ రూపొందించి విజయం సాధించింది. ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉమాశంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.


## చోరీల నిందితుడు అరెస్ట్

మణుగూరు టౌన్, జూలై 3: చోరీల కేసుల్లో నిందితుడిని మణుగూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మణుగూరు సీఐ సతీష్‌కుమార్ బుధవారం తెలిపిన వివరాలు.. స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. వీరిని చూసి, పారిపోతున్న వ్యక్తిని పట్టుకుని ప్రశ్నించారు. అతడు తన నేర చరిత్రను బయటపెట్టాడు. మణుగూరు చాపల మార్కెట్‌కు చెందిన ఇతడి పేరు కుంజా మోహనకృష్ణ. ఈ నెలలోనే ఖమ్మం టూ టౌన్ ప్రాంతంలో బైక్ (గ్లామర్) దొంగిలించాడు. గత నెల 24న రాత్రి, మణుగూరు చాపల మార్కెట్‌లోగల ఓ ఇంటి తాళం పగలగొట్టి లోనికి చొరబడ్డాడు. బీరువా పగులగొట్టి, అందులోగల రెండున్న తులాల బంగారపు గొలుసును, రెండున్నర తులాల బ్రాస్‌లెట్‌ను, ఐదు జతల వెండి పట్టీలను, అర తులం చెవి కమ్మలను, రూ.50వేల నగదును దొంగిలించాడు. వీటి మొత్తం విలువ రూ.2,50,000 ఉంటుంది. ఈ బంగారు నగలను తన బంధువుల పేరుతో ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడు. పట్టీలను వేరేచోట కుదవ పెట్టి నగదు తీసుకున్నాడు. వీటిని పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. నిందితుడిని పోలీసులు కోర్టు ఆదేశంతో రిమాండుకు తరలించారు. కేసును ఛేదించిన ఎస్ఐ మేడ ప్రసాద్‌ను, హెడ్ కానిస్టేబుల్ రవిని, కానిస్టేబుళ్లు రామారావు, వీర, షమీం, బుచ్చిబాబులను మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అభినందించారు.

## చిత్ర లేఖనంలో చంద్రుగొండ విద్యార్థిని ప్రథమం

చంద్రుగొండ, జూలై 3: ఇటీవల కొత్తగూడెంలోని సింగరేణి పాఠశాలలో ఇటీవల జరిగిన నేషనల్ గ్రీన్ కాప్స్ జిల్లా స్థాయి చిత్ర లేఖనం పోటీలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పల్లవి ప్రథమ విజేతగా నిలిచింది. ఆమెను ప్రధానోపాధ్యాయుడు(హెచ్ఎం) వాజీద్, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలి


పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పాల్వంచ రూరల్, జూలై 3 : పాఠశాలల్లో విద్యార్థులు తాగేందుకు స్వచ్ఛమైన నీరు అందించాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి అధ్యాపకులను ఆదేశించారు. మండలంలోని మందెరికలపాడు, మల్లారం, ఉల్వనూరు పంచాయతీ పరిధుల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగే పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఏపీఎం రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు సతీష్, నరేష్ పాల్గొన్నారు.